# శ్రీశైలక్షేత్రంలో.. భక్తుల రద్దీ..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు 17, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దీని తలపించింది. శ్రీశైలం డ్యాం గేట్లను తేరవడం, వరుస సెలవులు రావడంతో రద్దీ రెట్టింపు అయింది. ఈక్రమంలోనే క్యూలైన్లన్ని సందడిని తలపించాయి. భక్తులతో శ్రీగిరిక్షేత్రమంత జనసందోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు భక్తులు బారుతీరారు. ఈక్రమంలోనే దర్శనం కోరకు ఎక్కువ సమయం చోటు చేసుకుంది. ఈ నేపథ్యాం లోనే ఆలయ పురవీదులన్ని భక్తుల సందడి నెలకో ంది. ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం భక్తులకు అలస్యంగా సాగుతుంది. ఎక్కడ చూసిన భకు _లు కిక్కిరిసిపోయారు. మల్లన్న దర్శన బాగ్యం కోరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్య నిర్వహణాదికారి యం. శ్రీనివాసరావు ఏర్పాట ్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

18 ఆగస్టు 2025 సోమవారం పేజీలు 4


# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు**

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి**

**నంద్యాల టెక్కె, 17 ఆగస్టు, ప్రభాతవార్త:**



నంద్యాల జిల్లావ్యాప్తంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఈదురు గాలులు, మోస్తరు నుండి భారీ వర్షం కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించందన్నారు. వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యల నిమిత్తం కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏరా ్పటు చేయడం జరిగిందని ఎద్దైనా అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే 08514-293903 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. అలాగే ఆర్డీఓ కార్యాలయం, తహశీల్దారు కార్యాలయంలోను కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. నదులు, వంకలు, పరివాహాక ప్రాంతాలతో పాటు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉండొచ్చని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారు. రైతులు వారికి సంబంధించిన పంటలు, ధాన్యము, పశుసంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలి. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలని, వైద్యసేవలకు అంతరాయం కలగకుండా అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని వైద్యాధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# టిడిపిలో.. వర్గ విభేదాలు..!

**ఆలూరు టిడిపి వర్గ విభేదాలు వయ.. ఆదోని బృందావనం రెస్టారెంట్..!?**





**ఆలూరు ఆగష్టు 18 : ప్రభాతవార్త :**

ఆలూరు నియోజకవర్గం టిడిపి వర్గ విభేదాలు.. ఆదోని బృందావన్ రెస్టారెంట్ కు వెళ్లాయి అంటే అవునని సమాధానం చెబుతున్నారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు ఎందుకు.. ఉదాహరణ నిన్న జరిగినటు వంటి కార్యక్రమం? ఆలూరులో సీఎం చంద్రబాబుకు సంఘీభావంగా అన్నదాతలు ర్యాలి చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆరు మండలం రైతులు మరియు టిడిపి కార్యకర్తలు భారీగా ట్రాక్టర్లతో తరలివచ్చారు తమ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆలూరు నియోజకవర్గం పరిశీలికులు ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు మరియు ఆయన వైకుంఠం జ్యోతి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . అయితే ఇంతవరకు ఆలూరు నియోజకవర్గం టిడిపిలో కూటమి భాగంగా జనసేన మరియు బిజెపి కార్యకర్తలు ఉల్లాసంగా డీజే లతో ఊరేగింపు ప్రారంభించారు అయితే ఇటు వైకుంఠం జ్యోతి తన సొంత బ్యానర్లతో ఊరేగింపు ప్రారంభించడంతో ఒక్కసారిగా వీరభద్ర గౌడ్ అనుచరులతోపాటు వీరభద్రకూడా కోపం రావడంతో ట్రాక్టర్ రాలి నుండి దిగిపోయి తన సొంత ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అయితే పూల నాగరాజు మాట్లాడుతూ ఆలూరులో టిడిపిలో ఎలాంటి వర్గవిభేదాలు లేవని రైతుల భారీగా తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అవ్వడం వల్లనే మధ్యలో ఇరుక్కుపోయి ఉన్నారని అందువల్ల తన కార్యకర్తలతో సొంత వాహనంలో రాలి నిర్వహించారని ఆయన వాపోయారు. అయితే ఈ విషయంపై వీరభద్రగౌడ్ మాట్లాడుతూ నామీద అభిమానంతో ఇసుకేస్తే రాలనంత జనం వచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ. అంబేద్కర్ సర్కిల్లో ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి తనదైన శైలిలో పూల నాగరాజుపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. నేను ఆలూరు టిడిపి ఇన్చార్జ్ కాకపోతే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయమని అధిష్టానం ఎలా తెలుపుతారని అంత జ్ఞానం లేకుండా ఆయన సభలో వీరభద్ర గౌడ్ ఆలూరు టిడిపి ఇంచార్జ్ కాడని ఆయన ఒక సీనియర్ నాయకుడని ఎలా తెలుపుతారు . ఈ విషయంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పూల నాగరాజు పై అధిష్టానం కంప్లైంట్ ఇస్తానని ఆయన తెలిపారు. అయితే ఇదంతా ఒక ఎత్తైతే ఆలూరు నియోజకవర్గ టిడిపి పరిపాలన మొత్తం ఆదోని రెస్టారెంట్లో నడుస్తుందని. ఆలూరు టిడిపి నియోజకవర్గ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. జిల్లా నాయకుడు వచ్చి ఆలురూ నియోజకవర్గంలో పెద్దనం చెల్లాయించడం తోపాటు కార్యకర్తలు చిచ్చు పెట్టడం ఎంతవరకు కరెక్ట్ అని కొంతమంది ఆలూరు నియోజకవర్గం టిడిపి కార్యకర్తలతో పాటు కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు . అయితే పూల నాగరాజు ఒక వర్గానికి సపోర్ట్ చేస్తూ ఇటు టిడిపి క్యాడర్ను మరి కార్యకర్తల మధ్య చిచ్చు పెడుతున్నారని కొంతమంది సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలూరు నియోజకవర్గం పై దృష్టి సాధించి ఎవరో ఒకరు ఇన్చార్జిని ప్రకటించి ఇటు కార్యకర్తలను మరి టిడిపి క్యాడర్ కాపాడుకుంటున్నారు మనం కూడా ఆశిద్దాం.

# మంత్రి నారా లోకేష్‌కి రాఖీ కట్టిన.. ఎంపీ సతీమణి జయసుధ



**కర్నూలు ఆగస్టు 17 , ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ఐ.టి మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ రాఖీ కట్టారు... ఉండవల్లి లోని మంత్రి నివాసంలో కుటుంబ సమేతంగా ఎంపీ నాగరాజు లోకేష్ ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి తన కుటుంబ సభ్యులను పరిచయం చేయగా, ఆయన వారిని ఆప్యాయంగా పలకరించి మాట్లాడారు. అనంతరం లోకేష్ కి ఎంపీ సతీమణి రాఖీ కట్టారు.







# వైద్యుల నిర్వాహకంతో.. అందని వైద్యం..!

- అత్యవసర సేవలపై తీవ్ర నిర్లక్ష్యం
- ప్రశ్నిస్తే పోలీసులతో .. దండన..!
- కరువైన ఉన్నతాధికారుల పర్యవేక్షణ..!!
- ఆరేళ్లైనా.. ఆ వైద్యునికి వర్తించని సామాజిక బదిలి
- కోడుమూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్యం కేంద్రంలో.. రోగుల గగ్గోలు

**కోడుమూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త ః**



వైద్య రంగంలో అనేక విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటు వైద్యంకు ధీటుగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో్ల మెరుగైన వైద్యం అందించేందుకు ఏటా కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే గతంలో ఉన్న వైద్య కేంద్రాలల్లో అందించే వైద్యంపై ప్రజలంతా ఈర్ష్యడించుకునే పరిస్థితులు ఉండేవి. ఆ రోజులల్లో వైద్య కేంద్రాలల్లో లభించే వైద్య సేవలను ప్రజలను పెద్దగా ఆకట్టుకునే రీతిలో లేవనే పరిస్థితులు ఉండడంతో ప్రభుత్వ దవాఖానాలకు వచ్చేందుకు జంకేవారు. అయితే నేడు ఆ పరిస్థితులపై పాలక ప్రభుత్వాలు వైద్య రంగాలను ఎంతో అభివృద్ధిని తీసుకొచ్చాయి. మారు మూల కూ గ్రామాలల్లో కూడా మెరుగైన ప్రాథమిక వైద్యం అందించేందుకు వెసలుబాటు కల్పించాయి. అయితే ప్రజారోగ్య సేవలకు పాలక ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులేస్తుంటే ఆ లక్ష్యసాధనకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యాలను తూట్లు పోదుస్తున్నారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వం వైద్యశాలల అభివృద్ధిపై చూపే శ్రద్ధ డాక్టర్ల విధివిధానాల పనితీరుపై ఏమాత్రం పర్యవేక్షణల్లేక పోవడంతో రోగులకు సరైన వైద్యం అందడం లేదని సర్వత్రావ్యక్తం అవుతోంది. దీంతో తమ వారిని కాపుడుకునేందుకు ప్రైవేట్ వైద్య కే ంద్రాలను సంప్రదిస్తుండగా మరి కొందరు వారి ఆర్థిక పరిస్థితుల మూలంగా అక్కడే ప్రాణాలను వదులుకోవాల్సి వస్తోంది. ఇందుకు ఉదాహరణగా కోడుమూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రమే చక్కటి నిదర్శనగా చెప్పుకోవచ్చు. గతంలో ఇక్కడున్న ఆరోగ్య కేంద్రంకు పాలక ప్రభుత్వాలు అనేక మార్పులను తీసుకొచ్చారు. అంతే గాక ప్రజలకు మరిన్ని ఆరోగ్య సేవలను అందించాలనే లక్ష్యంతో 24 గంటల పాటు వైద్యం అందించే వెసలు బాటు కల్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇక్కడున్న ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించింది. దీంతో ఆసుప్రతికి వచ్చే రోగులకు అవసరమయ్యే అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కూడా ఉన్నాయి. అంతే గాక ప్రతి ఏటా ఈ ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయలను విడుదల చేస్తున్న విషయం విదితమే. ఇలా కోడుమూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందించే సేవలకు ఏ లోటుల్లేవనే చెప్పుకోవాలి. కోడుమూరు ఆరోగ్య కేంద్రంలో అన్నీ ఉన్నా .. అల్లుడు నోట్ల శని అన్న చందంగా ఇక్కడున్న వైద్యుల నిర్వర్థించాల్సి న విధుల నిర్లక్ష్యంతో ఇక్కడకు వచ్చే రోగులకు మంచి వైద్యం అందించక వారిని ఛీదరించుకోవడం శోచనీయం. ఇలాంటివే గాక రాత్రి సమయంలో వైద్యం కోసం వచ్చే రోగుల పరిస్థితులు..


• వివరాలు 2లో


# మాట ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

**: రాబోయే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్ కూడా ఉండదు.**

**: రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం. ఎమ్మెల్యే**

**ఆదోని ఆగస్టు 17 ప్రభాతవార్త :**


ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినా ప్రతి మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం అన్నదాతకు సుఖీభవ పథకంకు రైతులు కృతజ్ఞతలు తెలిపేందుకు ఆదోని ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుంచి భీమస్ సర్కిల్ వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా రైతన్నలకు సంవత్సరానికి అన్నదాత సుఖీభవ పథకం కింద రూ 20 వేల రూపాయలను పీఎం కిసాన్ పథకంతో కలిపి ప్రభుత్వం అందజేస్తుందని ఈ పథకం ద్వారా రైతులు అన్నదాత సుఖీభవ ఎంతో లబ్ధి పొందుతున్న రైతులు అన్నదాత సుఖీభవకు కృతజ్ఞతగా భారీ ర్యాలీ నిర్వహించారు అని అన్నారు. వైసీపీ ప్రభుత్వ ఆయాంలో ప్రతి విద్యార్థికి అమ్మ ఒడి పథకం కింద 15000/రూపాయలను అందిస్తామని గెలిచిన తర్వాత రూ. 13000/ కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి అందించి చేతులు దులుపుకున్నదని. పింఛన్ దారులకు వెయ్యి రూపాయలు పింఛన్ పెంచుతానని ఎన్నికల తర్వాత సంవత్సరానికి ..250 పెంచి పింఛన్దారులకు ముష్టి వేసినట్లు పెంచారని అన్నారు. :రాబోయే ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్ కూడా దక్కదు రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి డిపాజిట్ కూడా దక్కదని ఎమ్మెల్సీ బిటి నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతికి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పేందుకు వైసిపి ప్రభుత్వానికి 13 సీట్లు మాత్రమే ఇచ్చి బుద్ధి చెప్పారని మరి రాబోయే ఎన్నికల్లో ఆ సీట్లు కూడా రాబోవు అని అందుకు నిదర్శనం మొన్న జరిగిన ఎన్నికల్లో పులివెందుల ప్రజలే వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వ దుస్థితి ఏ విధంగా ఉంటుందని పులివెందుల ప్రజలే రిజల్ట్ చూపించారని అన్నారు. :రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమని టిడిపి యువ నాయకుడు భూపాల్ చౌదరి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని అన్నారు. వైసీపీలో అభివృద్ధి శూన్యమని రాష్ట్ర అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ లో భాగంగా ప్రతి సంక్షేమ పథకాన్ని చంద్రబాబు అమలు చేస్తున్నారని.



రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి లో బడ్జెట్ లో ఉన్న ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు. పింఛన్దారులకు 3000 నుంచి 4000 పింఛన్ ను ఏకపాటిగా 1000 రూపాయలను పెంచుతూ తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 13 వేల రూపాయలు చొప్పున జమ చేశారని అన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లప్ప. టిడిపి ఆదోని అబ్జర్వర్ సుబ్బారెడ్డి. కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప. టిడిపి యువ నాయకుడు మారుతి నాయుడు. టిడిపి నాయకులు రామస్వామి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జలపాతం సమీపంలో..పెద్దపులితో జాగ్రత్త..!

- అనుమతులు లేకుండా ప్రవేశిస్తే.. వన్యమృగాల దాడి తప్పదు
- నిషేదిత ప్రదేశంలో జనసంచారం చేస్తే చర్యలు తప్పవు
- పెద్దపులి అడుగు జాడలతో అప్రమతమైన అధికారులు
- దళారుల మాటలు నమ్మి పర్యటకులు మోస పోకండి
- పెద్దపులుల సంరక్షణ కోసం ప్రజలు సహకరించండి





**ఆత్మకూరు, ఆగష్టు17, ప్రభాతవార్త:**

పెద్దపులుల అభయారణ్యంలో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వు పరిధిలో వర్షాకాలంలో ఎన్నో అరుదైన జలపాతాలు ఉన్నాయనే విషయం పర్యటకులను ఎంతో మందిని కనువిందు చేస్తున్నాయి. ఈ ప్రదేశం అటవీ ప్రాంతం కావడంతో అటవీశాఖ అధికారులు నిషేదిత ప్రదేశంగా ఉంచారు. ఈ ప్రాంతంలో ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు జలపాతాలు చూసేందుకు అటవీశాఖ అధికారుల అనుమతులు లేకుండా లోపలికి ప్రవేశించి జలపాతాలను చూసేందుకు తరలి వెళ్తున్నారు. అదే ప్రదేశంలో పెద్దపులి తిరుగుతుందని అటవీ శాఖ అధికారులు చెప్పిన వారి మాటలు లెక్కచేయకుండా ఆ ప్రదేశానికి కాలినడకన తరలి వెళ్తున్నారు. కొందరు దళారులు అటవీశాఖ అధికారుల పేర్లు చెప్పి డబ్బులు దండుకొని అడవిలోకి పంపించే విదంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇలాంటి వారిని నమ్మి పర్యటకులు, ప్రజలు మోస పోవద్దని అటవీశాఖ అధికారులు ఫూట్‌గా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రస్తుతం నాగులూటి రేంజ్ పరిధిలోని ఇందిరేశ్వరం చెంచు గూడెం సమీపంలో చిన్నగుమితం దగ్గర జలపాతాలను నిషేదిత ప్రాంతంగా అటవీశాఖ అధికారులు ఇది వరకే ప్రకటించారు. అయితే కొందరు పర్యటకులు చూపరులు ప్రజలు యువత అటవీశాఖ అధికారుల మాట వినకుండా కొందరు గ్రామీణ ప్రాంతానికి చెందని అజ్ఞాత వ్యక్తులు అధికారుల పేర్లు చెప్పి అక్రమంగా వసూలకు పాల్పడుతున్న విషయం తెలసుకున్న అటవీశాఖ అధికారులు త్వరలోనే వారిపై చర్యలు తీసుకునే విదంగా చొరవ తీసుకుంటున్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి పెద్దపులి అడవి ప్రాంతంలో వాటికి నివాసంగా ఉన్న ప్రదేశంలో సాంచరి పరిధిలో వాటి హద్దులోనే పెద్దపులి ప్రయాణం కొనసాగుతున ్నప్పటికి కొందరు అజ్ఞాత వ్యక్తులు అడవిలోకి ప్రవేశించి జలపాతాల కోసం వెళ్లి చివరికి పెద్దపులి దాడిలో జరగరాని ప్రమాదం జరిగితే అటవీశాఖ అధికారుల ప్రమేయం ఏమి ఉండదని ఆశాఖ అధికారులు ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రస్తుతం గుమిత్తం జలపాతాల సమీపంలో పెద్దపులి తిరుగుతున్నట్లు కొందరు అజ్ఞాత వ్యక్తులు సోషల్ మీడియాలో వైరల్ చేయడంపై అటవీశాఖ అధికారులు అప్రమతంమైన్నట్లు సమాచారం.

# మురుగు నీటి కాలువ నిర్మించాలి సిపిఐ



**కర్నూలు ఆగష్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** కల్లూరు ఏరియా వార్డులలో షరీఫ్ నగర్ రోడ్డు నందు బడి ప్రక్కన సిసి రోడ్డు నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మురుగు కాలువ నిర్మించాలని ఆ ఏరియాలో పరిశీలించడం జరిగింది . ఈసందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభ్నోళ శ్రీనివాసరావు ఈ విధంగా అన్నారు కర్నూలు నగరంలో 52 వార్డులు ఉన్నాయి అందులో కల్లూరు ఏరియా వార్డులలో ముఖ్యంగా షరీఫ్ నగర్ వార్డ్ ఏరియా బడి పక్కన సందు అటువైపు వెంకటేశ్వర నగర్ ఉంది ఈ సందులో మురుగునీరు నిలిచి ఉంది ఈ నీరు మురుగు కాలువ లేక ఎటు పోవడం లేదు ఇందువలన ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు ఈ మార్గం గుండా బడి కివెళ్తుంటారు ఈ మార్గంలోనే ఆటోలు స్కూటర్లు వెళుతుంటాయి పోతుంటాయి ఆ సందర్భంలో కొందరు కింద పడటం మరికొందరికి ఆ మురుగునీరు మీద పడటం జరుగుతుంది. ఆ సందర్భంలో నీరు జనాల మీద పడడం జరుగుతుంటాయి. ఆ నీరు మురుగునీరు కావడం వలన అందులోనూ నిలిచిన నీరు కావడం వలన పడిన వారికి చర్మ వ్యాధులు వస్తాయి ఈ మురుగునీరు ఉండడం వలన దోమలు ఈగలు అధికమవుతున్నాయి. ఆ సందర్భంలో అక్కడ నివసించే ప్రజలకు డెంగు మలేరియా వివిధ జబ్బుల బారిన పడుతున్నారు. మరియొక సందర్భంలో మురుగునీరు ఇంటి గోడలపై పడుతున్నాయి దాని వలన గోడలు దెబ్బ తినడానికి కారణం అవుతుంది కనుక తక్షణమే ఈ ఇక్కడి సమస్య తీరాలంటే డ్రైనేజీ కాలువ నిర్మించాలని మురుగునీరు పోవడానికి కాలువ నిర్మించి ఇక్కడి పేద ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని పత్రికా ముఖంగా అన్నారు. ఈ కార్యక్రమంలో షరీఫ్ నగర్ శాఖ కార్యదర్శి నూర్జహాన్, రబియా, జరీనాబి మరియు ఏరియా ప్రజలు వసంతమ్మ, సులోచన, జయలక్ష్మి, లలిత, ఎస్తేరమ్మ, సుంకులమ్మ మొదలగువారు పాల్గొన్నారు

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలీ

**: రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు**

**: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**కర్నూలు ఆగష్టు 17 ప్రభాతవార్త ప్రతినిధి ;**

కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి ,



చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం..!

**- ఉద్యానవన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి.. - ఎంపీడీఓ సుగుణ శ్రీ**




**నంద్యాల టెక్కె, 17 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎంపీడీఓ సుగుణ శ్రీ పిలుపునిచ్చారు. నంద్యాల మండల ప్రజాపరిషత్ సమావేశ భవనంలో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ శెట్టి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో ఎంపీడీఓ సుగుణ శ్రీ, డిప్యూటీ తహశీల్దారు రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన పలు అంశాలకు ఆయా విభాగాలకు చెందిన అధికారులు సమాధానం ఇచ్చారు. ఎంపీడీఓ సుగుణ శ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉద్యానవన పంటల సాగుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు, ఉద్యానవన పంటల సాగుకు ముందుకు వచ్చేలా గ్రామసభల ద్వారా రైతులను చైతన్యవంతులను చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పనికి ఆహారం పథకం కింద చేపట్టే పనులకు హాజరయ్యే ఉపాధి కూలీలకు ముఖ ఆధారిత ప్రవేశపెట్టనున్నారని అలాగే పనులకు సంబంధం ఉపాది కూలీల వేతనాలు మే10వరకు విడుదల చేయడం జరిగిందని మిగిలిన వేతనాలకు సంబంధించి మొత్తాన్ని త్వరలో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇళ్ల పైభాగంలో వర్మీ కంపోస్టు ఏర్పాటు చేయడానికి 178 ఇళ్లను గుర్తించడం జరిగిందని అందులో 70ఇళ్లల్లో మాత్రమే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా ఆసక్తి ఉంటే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నూతనం తీసుకొచ్చిన మ్యాజిక్ డ్రైన్ పథకం కింద సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా 2అడుగుల స్థలంలో ఇంకుడు గుంతల తరహాలో ఏర్పాటు చేయడం ద్వారా ఇళ్లల్లో నుండి వచ్చే నీరంతా ఇంకిపోయేలా ఏర్పాటు చేయనున్నారని పైలెట్ ప్రాజెక్టు కింద కృష్ణా జిల్లాలో ప్రవేశపెట్టారని ఎంపీడీఓ తెలిపారు.

## వైద్యుల నిర్వాహకంతో.. అందని వైద్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆగమ్యగోచరంగా తయారుకావడం గమనార్హం. ఇది ఇలా ఉంటే ఆసుపత్రిలో పెద్ద డాక్టర్లు లేని సమయంలో ఇక్కడ పనిచేసే కింది స్థాయి వైద్య సిబ్బంది కూడా విధుల నిర్లక్ష్య చేయడంతో ఇక్కడకు వచ్చే రోగులకు అరకొరగా వైద్యం అందిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి. అంతే గాక ఈ వైద్య కేంద్రంలో పనిచేసే వైద్యులు ప్రతి రోజు...విధులు హాజరయ్యే ముందు, ఆ తరువాత విధుల ముగింపులకు వినియోగించే ఫేష్ యాప్‌లో కూడా విధులకు డుమ్మకొట్టుతున్నారన్న ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. అంతే గాక ఇక్కడ పనిచేసే ఒక వైద్యుడు ఆసుపత్రిలో ఒక గదిని స్వంత ఇంటిగా మార్చుకోవడం ఒకతంతైతే .. మరోక వైద్యుడు మద్యంకు బానిసగా మారారన్న విషయంపై కూడా ఆరోపణలు వినవస్తున్నాయి.

**అత్యవసర సేవలపై వైద్యుల అలసత్వం ః** కోడుమూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర సేవలపై ఇక్కడ పనిచేసే వైద్యుల నిర్వాహకంతో రోగులు పలు అవస్థలకు గురవుతున్నారు. గత రెండు రోజుల కింద ఈ ఆసుపత్రికి గర్భవతి కాన్పుకోసం వస్తే ఆ మహిళకు ముందుగా ప్రాథమిక వైద్యం అందించ కుండానే వెంటనే కర్నూలుకు వెళ్లాలని ఇక్కడ పనిచేసే వైద్యం సూచించడం ఎంత వరకు సబబు. అంతే గాక ఆ రోజున వైద్యుల సూచనల మేరకు వెంటనే ఆ మహిళ బంధువులు 108 వాహనానికి సమాచారం అందించిన వెంటనే అక్కడికి వచ్చిన వారు తమకు వైద్యల అంగీకారం ఇచ్చేందుకు కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు తెలిసింది.

**ప్రశ్నిస్తే .. పోలీసులతో దండన ః** ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యుల నుంచి అందించే వైద్యం గురించి ప్రశ్నిస్తే రోగుల బంధువులపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి లాఠీతో దాడులు చేయిస్తున్నారని స్థానికులు పోలీసు వైఖరిపై విమర్శలు గుప్పిస్తున్నారు. రోగుల ఇబ్బందులను గుర్తించని వైద్యలను ప్రశ్నిస్తే రోగులపైనే దండించే చర్యలు తీసుకోవడం ఏమిటని కూడా స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వైఖరి అవలంభిస్తున్న వైద్యుల నిర్వాహకం వల్ల ఈ దవాఖానాకు రోగులు రావడం గణనీయంగా తగ్గి పోతున్నారు.

**జిల్లా వైద్య ఉన్నతాధికారుల పర్యవేక్షణల్లేకనే రోగులకు అందని వైద్యం ః** కోడుమూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందని ద్రాక్షగా మారిందనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. ఇక్కడి వైద్యులు,ఇక్కడ పనిచేసే కింది స్థాయి సిబంది నిర్వాహకాలపై రోగులకు మెరుగైన వైద్యం అందించడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇలాంటి వాటిపై జిల్లా ఉన్నతాధికారులు నామ మాత్రంగా కూడా పర్యవేక్షణల్లేక పోవడంతోనే ఇక్కడకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందడం లేదనేది స్పష్టం అవుతోంది.

**ఆరేళ్లైన స్థానం వదలని వైద్యుడు ః** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలల్లో ఐదేళ్ల పాటు పనిచేసే అధికారులకు తప్పని సరిగా బదిలీ కావాల్సి ఉంది. అయితే ఇక్కడ పనిచేసే వైద్యుడు ఆరేళ్లు పైగా పనిచేస్తున్నా .. ఆ డాక్టర్ ఇక్కడే తిష్ట వేసి విధులు నిర్వహించడం కొసమెరుపు. ఇలా ఇక్కడే ఉండటానికి ఆ వైద్యుడు ఏ మేరకు పలుకుబడి ఉపయోగించారో అన్న విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. ఏది ఎమైన కోడుమూరులో వైద్య కేంద్రంలో పనిచేసే వైద్యుల విధుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ చేయడంతో పాటు రోగులకు ఇబ్బందులను కల్గించే వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాడెద్దులతో సహా మృతిచెందిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**రుద్రవరం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



మండలంలోని ఆలమూరు గ్రామంలోని శీలబోయిన చెరువులో ఎద్దులతో సహా గోవిందిన్నె హుసేన్‌బాష అనే రైతు శనివారం ప్రమాదవశాత్తూ పడి ఊపిరాడక మృతిచెందడంతో కుటుంబానికి రూ.20లక్షల ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండు చేశారు. ఈమేరకు ఆదివారం ఎపి రైతుసంఘం రుద్రవరం మండల కమిటీ అధ్యక్షులు గుర్రెడ్డి, ప్రధానకార్యదర్శి యాతంకేశాలు, ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శులు సి.హెచ్.హుసేన్‌బాష, హరినారాయణ, నరసింహగౌడ్‌లు సమావేశమై ప్రభుత్వాన్ని కోరారు. మృతుడు హుసేన్‌బాష పైదరైతు అని, ఉన్న కొద్దిపాటిభూమితో ఎద్దులతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారని, ప్రమాదవశాత్తూ రూ.1.5లక్షలు విలువచేసే ఎద్దులు చనిపోవడంతో భార్యపర్వీన్ ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడుతో సహా కుటుంబం వీధినపడే పరిస్థితి ఏర్పడిదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం తక్షణమే స్పందించి పేద రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండు చేశారు.

## కోయిలకొండలో కృష్ణాష్టమి వేడుకలు

**క్రిష్ణగిరి, ఆగస్టు17, ప్రభాతవార్త :**

మండల పరిదిలోని కోయిలకొండ గ్రామంలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. తెల్లవారుజాముననే 4.45 నిమిషములకు శ్రీకృష్ణ,రుక్మిణి,సత్యభామ కల్యాణం మిధున లగ్నశుభపుష్కరాంశం నందు కల్యాణం వైభవంగా జరిగింది.ఈ వేడుకలను గ్రామంలోని ప్రజలు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కల్యాణవేడుకలను తిలకించారు.అనంతరం సాయి ంత్రం 4గంటలకు రథోత్సవం జరిపించారు.ఈ వేడుకలకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఎద్దఎత్తున పాల్గోని తిలకించారు.దీంతో వేడుకలు ముగిశాయి.ఈ ఉత్సవాల్లో పాల్గోన్న భ క్తులకు ప్రసాదాలు,అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.

## వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే ఉంచాలి..

**- మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి**

**వెల్దుర్తి, ఆగస్టు17, ప్రభాతవార్త :**



జిలా ్లల విభజన నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా పత్తికొండ నియోజకవర్గం ఆదోని జిల్లాకు వెళ్తున్నట్లు సోషల్‌మీడియాలో కథనాలు వస్తున్న నేపథ్యంలో వెల్దుర్తి మండల మాజీ ఎంపిపి బొమ్మనదశరథ రామిరెడ్డి ఆదివారం పాత్రికేయులతో మాట్లాడారు. వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే కొనసాగించా లన్నారు. కర్నూలు జిలా ్లలోని మండలాల్లో వెల్దుర్తి మండలం చాలా వెనుకబడి ఉందన్నారు. ఈ మండలంలో ఎటువంటి పరిశ్రమలు లేని కారణంగా రైతులకు సాగునీరు లేక వర్షాభావ పంటలపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు.వెల్దుర్తి మండలానికి కర్నూలు 30 కిలోమీటర్ల దూరంలో ఉందని,అలా కాదని 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదోనిలో కలపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.త్వరలోనే పార్టీలకుఅతీతంగా సర్పంచ్‌లను, ప్రజాప్రతి నిధులను, పార్టీ నాయకులందరిని కలుపుకొని జిల్లాకలెక్టర్‌కు వెల్దుర్తి మండల ప్రజల ఆవేదనను తెలియ జేస్తామన్నారు. అలా కాదని నిర్ణయిస్తే ప్రజాసంఘాలు, ప్రజలతో కలిసి ఉద్యమించేందుకు సిద్ధం అని అందరు సంసిద్ధం కావాలని ఆయన అన్నారు. ఆయనతో పాటు ప్రజలు పాల్గొ న్నారు.

## చెరుకులపాడులో పారిశుద్ధ్యపనులు..

**వార్తకు స్పందన ..**

**- ఇంటింటి సర్వే చేపట్టిన ఆరోగ్యశాఖ సిబ్బంది..**

**వెల్దుర్తి, ఆగస్టు17, ప్రభాతవార్త :**



చెరుకులపాడులో ముగ్గురికి డెంగ్యూ జ్వరాలు అనే శీర్షికన వచ్చిన కథనంతో అధికారులు స్పందించారు.కర్నూలు జిల్లాకలె క్టర్ పి.రంజిత్‌బాష ఆదేశాల మేరకు జిల్లావైద్యఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులతో వెల్దుర్తి మండల మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని చెరుకులపాడు గ్రామానికి వెళ్లి ఎస్సీ,బిసి కాలనీల్లో పారిశుద్ధ్యపనులు చేయించారు.ఇంటింటి సర్వే చేపట్టారు.బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. స్ప్రేయింగ్ చేశారు. అదేవిధంగా కాలనీవాసులకు సీజనల్ వ్యాధులు,జ్వరాలపై అవగాహన కల్పించారు.త్రాగేనీటిని కాచి చల్లార్చి త్రాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి కరుణాకర్, ఎంఎల్‌హెచ్‌పి ప్రభావతి,సూపర్‌వైజర్ మోహన్, ఏఎన్‌ఎం, ఆశాకార్యకర్తలు సరస్వతి, మాధవి, లక్ష్మీదేవి, శంకర్, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థాన అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

**బనగానపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్తః**



మండలంలోని నందవరంలో వెలసిన శ్రీచౌడేశ్వరీ దేవస్థానం అమ్మవారి అభివృద్ధికి నంద్యాల జిల్లా మూలసాగరం గ్రామవాస్తవ్యులు గుడిగి రామగోపాల్ ధర్మపతి ్న సునీత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.50,001లను డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలి

**- ఏఓ ఉషారాణి**

**దేవనకొండ, ఆగస్టు17, ప్రభాతవార ;**



పత్తి పంటను సాగుచేసిన రైతులు పంటకు సోకే గులాబి రంగు పురుగు నివారణకు లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాల్లో వర్షపునీరు నిలిచే అవకాశం ఉందన్నారు. ఆ నీటిని రైతులు పక్కకు మళ్లించుకోవాలని సూచించారు. పత్తి పంటకు గులాబిరంగు పురుగుతో పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, లింగాకర్షణ బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైతులకు వ్యవసాయ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, తగిన సలహాలు, సూచనలు తెలియజేస్తామన్నారు. వ్యవసాయ అధికారుల సలహా మేరకే రైతులు పంటలకు యూరియా, పురుగుమందులను వాడాలని సూచించారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**- కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం - టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్**

**దేవనకొండ, ఆగస్టు17, ప్రభాతవార్త;**



స్థానిక బీసీ కాలనీలో టీడీపీ కార్యకర్త పూడు కేశన్న(60) అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, బండ్లయ్య, మస్తాన్, సుభాన్, రాముడులు బాధితా కుటుంబానికి ఆదివారం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యమిచ్చారు. వారు మాట్లాడుతూ కార్యకర్త పూడు కేశన్న మృతి బాధాకరమన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీకి సేవలు అందించాడన్నారు. బాధితా కుటుంబానికి టీడీపీ పార్టీ అన్నివిధాలా సహాయ సహ కారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఎపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం

**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యూజె)వ్యవస్థాపక 69వ దినోత్సవం పురష్కారించుకొని నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సర్వజన ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఎపియుడబ్ల్యూజె గౌరవ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, అధ్యక్ష కార్యదర్శిలు మధుబాబు, ఉస్మాన్‌బాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు జర్నలిస్ట్ యూనియన్‌కు తాఆను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన హామీ ఇస్తూ 68పూర్తి చేసుకొని 69లోకి అడుగుపెడుతున్న ఎపియుడబ్ల్యూజెకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనియన్ యూనియన్ నాయకులు ఎపియుడబ్ల్యూజె సాధించిన విజయాలను యూనియన్ చేస్తున్న పోరాటాల గురించి తెలిపారు. సీనియర్ పాత్రికేయులు రమణారెడ్డి, జర్నలిస్ట్లు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు17, ప్రభాతవార్త :**



లోక కల్యాణం కొసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## టీడీపీతోనే దళితులకు సముచిత స్థానం

**- తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి**

**ఆలూరు, ఆగస్టు17, ప్రభాతవార్త :**



బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, టీడీపీతోనే దళితులకు సముచిత స్థానం దక్కుతుందని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి అన్నారు. ఆదివారం కర్నూలులో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా ఎన్నికైన ఆకేపోగు ప్రభాకర్‌ను ఆయన స్వగృహంలో తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, తనయుడు తేదేపా యువ నాయకులు అశోక్‌లు కలిసి బొకే అందజేసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా శేషగిరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు, విద్యాశఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ కూటమి ప్రభుత్వం యేడాది పాలనలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజల మదిలో సీఎం చంద్రబాబునాయుడు చిరస్థాయిగా నిలిచిపోయాడన్నారు. అన్ని కులమతాలకు, వర్గాలకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాలను కల్పిస్తూ సమన్యాయం చేశారన్నారు. నామినేటెడ్ పదవుల్లో బడుగు, బలహీనవర్గాలకు పెద్దపీట కల్పించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడి హయాంలో రా ష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక తీయని గుర్తు

**- పూర్వపు విద్యార్థుల గురువులు**

**- ఆదోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**

**ఆదోనిలీగల్, ఆగస్టు17, ప్రభాతవార్త;**







ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువలమ్మ ఒడిలో కొన్నేళ్ల తర్వాత కలిసిన మనం అందరం ఒకేగూటికి చేరుకుని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం చిరస్మరణీయ మని పూర్వపు విద్యార్థుల గురువులు పేర్కొన్నారు. వివిధ హోదాల్లో ఎక్కడెక్కడో వారివారి జీవితాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆదివారం 1991-92 టెన్త్ బ్యాచ్‌కు చెందిన ఆదోని నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వపు విద్యార్థులు పాఠశాలకు చేరుకుని అప్పటి గురువులను సన్మానించారు. పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. 33 సంవత్స రాల తర్వాత పది మంది మహిళలు, 50 మంది జెంట్‌సతో కలిసి గురువులైన రామకృష్ణ, సునీల్, వర సార్‌లను సన్మానించారు. పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను తాము ఎన్నటికీ మరిచపోమని, పాఠశాల అభివృద్ధికి, పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి తమవంతుగా సాయం అందిస్తామన్నారు.పూర్వపు విద్యార్థులు మంగమ్మ, కళావతి, శ్రీను, హరి, ప్రకాష్, కృష్ణ, విజయ్, సత్య, అమర్, ప్రకాష్, పలువురు పాల్గొన్నారు.

## చిన్నారిని ప్రాణపాయం నుంచి కాపాడిన ఉద్యోగులు

**మహానంది, ఆగస్టు 17, ప్రభాతవార్తః**



మహానంది క్షేత్రంలో ఒక చిన్నారిని స్థానిక ఆలయ ఉద్యోగులు,పోలీసులు కాపాడారు. కర్నాటక రాష్ట్రం బీజాపూర్ ప్రాంతానికి ఒక కటుంబం కారులో మహానంది క్షేత్రానికి దైవదర్శనార్థం ఆదివారం మహానందికి చేరు కున్నారు. క్షేత్రంలోని నంది సర్కిల్ వద్ద వారు కారును ఆపీ వారు ఒకసంవత ్సరం వయసు కలిగిన చిన్నారిని కారులో ఉంచి కారు అద్దం పూర్తిగా మూసివేసి కారుకు తాళం వేసి అక్కడి దైవదర్శనార్థం వెళ్లిపోయారు. దీంతో కారులో ఉన్న ఆ చిన్నారి ఊపిరాడక చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా దీనిని గుర్తించిన ఆలయ ఉద్యోగి ఈశ్వర్ తమ కానిస్టేబుల్ చంద్రశేఖర్, మరో ఆలయ తాత్కాలిక ఉద్యోగి నాగార్జునరెడ్డిలు కలిసి కారు అద్దాలు పగలగొట్టి ఆ చిన్నారిని రక్షించారు. ఆ చిన్నారి తల్లిదండ్రులను మందలించి వారికి ఆ చిన్నారిని అప్పగించారు. ఆ చిన్నారి తల్లిదండ్రులు తమ బిడ్డ ప్రాణాలు కాపాడినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండ చూసుకుంటామని తాను చేసిన తప్పందం వల్ల తమ బిడ్డప్రాణాలు గాలిలో కలిసిపోయేవని ఈసంఘటనకు సంబంధించి పలువురు ఆలయ ఉద్యోగులు, పోలీసులు స్థానికులు ఆ చిన్నారిని కాపాడినందుకు వారిని అబినందించారు.

## కార్మిక చట్టాల్లో మార్పులు ఏవరి కోసం..!?

**- అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఎక్కడ..? - సిఐటియు**

**కొత్తపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్త ః**



కార్మిక చట్టాల్లో మార్పులు ఏవరికోసం తీసుకువస్తున్నారని, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏమైందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం జిల్లా నాయకులు డి రాంనాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారంమండల కేంద్రమైన కొత్తపల్లెలో సిఐటియు మండల మహాసభలో పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లెబర్ కోడ్‌లను మార్చి కార్మికుల హక్కులను హరిస్తుందన్నారు. కార్మికులను బానిసలుగా మార్చి యజమానులకు కార్పొరేటర ్లకు అనుకూలంగా చట్టాల్లో మార్పులు తీసుకువస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అసంఘటిత రంగ కార్మికులకు ఏర్పాటు చేస్తామన్న సంక్షేమ బోర్డు ఏమైందని ప్రశ్నించారు. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ పేరుతో కొత్తగా ఉద్యోగంలో చేరిన వేతనాన్ని ఏమాత్రం పెంచకుండా రిటైర మ్మెంట్ వరకు అదేవేతనంతో కోనసాగించడం, వేతనం పెంచమని అడిగే హక్కును లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను ప్రతిఘటించేందుకు కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కలాం, కార్యదర్శిగా దినేష్, ఉపాధ్యక్షులుగా శేఖర్, శ్రీదేవి, సహాయకార ్యదర్శులుగా హరిత, ఉమా మహేశ్వరీ, కోశాధికారిగా అబ్దుల్ రహేమాన్ దీంతో కమిటీ సభ్యులుగా రాజరావు, హనుమంతు, దుర్గం, అబ్దుల్ రహిమాన్, సుగుణమ్మ, నాగేశ్వరమ్మ, రవి, విజయుడు, లలితమ్మలను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కమిషన్ జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సహాయకార్యదర్శిగా స్వాములు, ఆశా వర్కలు, విఓఏలు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో నకిలీ వైద్యుల వీరంగం విచ్చలవిడి..

**- పట్టించుకోని జిల్లా వైద్య యంత్రాంగం..**

**ఆదోనిలీగల్, ఆగస్టు17, ప్రభాతవార్త;**



ఆదోనిలో నకిలీ వైద్యుల హవా విచ్చలవిడిగా కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితం జరిగిన ఓ నకిలీ వైద్యుడి గురించి కథనం వెలువడింది. అనారోగ్యం కారణంగా సరోజ అనే మహిళ ఓ నకిలీ వైద్యుడి దగ్గరకు (ఆర్‌ఎంపీ వైద్యుడు) వెళ్లి చికిత్స పొందింది. ఆమె తనకున్న అనారోగ్యాన్ని తెలపగా ఆ నకిలీ వైద్యుడు తనకు వచ్చీ రానీ తెలివితో వైద్యం చేశాడు. పరిస్థితి వికటించడంతో బాధితురాలిని ఆదోని పట్టణంలోని ప్రముఖ ఆదిత్య నర్సింగ్ హోంకు తరలించారు. ఏదేమైనా ఈ నకిలీ వైద్యుల విషయంలో పలువురు ఆదోనివాసులు భయాందోళన చెందుతున్నారు. ఇలాంటి వైద్యులు రాజకీయ పలుకుబడినా లేక ఆర్థిక పలుకుబడితో ఇలా చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ నకిలీ వైద్యుడి విషయంలో అర్హతలు ఉన్న డాక్టర్లు తమ విలువలను కోల్పోతున్నారు. ఇప్పటికైనా నకిలీ వైద్యులపై జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని బాధితా మహిళ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## శ్రీశైలం మండలం మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుంది

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు17, ప్రభాతవార :**

ఏపి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికకల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం హామీని నెరవేరుస్తూ ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆగస్టు నెల 15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకోని రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ ఉచితంగా బస్సులో ప్రయాణించేందుకు అవకాశం ఇస్తూ పచ్చజెండాను ఊపి ప్రారంబించారు.ఈ నేపధ్యాంలోనే ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కల్పించడంతో అయా ప్రాంతాలవారిగా ఉన్న మహిళలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.అయితే శ్రీశైలం ఘాట్‌లో తిరిగే బస్సులకు ఉచిత ప్రయాణం వర్తించదు అని వార్తలు వెలువడ్డాయి.ఈ క్రమంలోనే మహిళలకు ఉచిత ప్రయాణం వర్తించదన్న కబురు నిరాశను మిగిల్చింది.శ్రీశైలం ఘాట్‌లో ప్రయాణం చేసే మహిళలకు ఉచిత బస్సుసౌకర్యంపై మరోమారు ప్రభుత్వం,అధికార య ంత్రాంగం తర్జుజభర్జనలు చేసిన అనంతరం శ్రీశైలం ఘాట్‌లో ప్రయాణం చేసే మహిళలకు కూడా ఉచిత ప్రయాణం సౌకర్యంను కల్పిస్తూ అవకాశం కల్పించిందని ఏపి.ఎస్.ఆర్.టి.సి నంద్యాల జిల్లా రీజనల్ మేనేజర్ రజియా సులా ్తనా ఆదివారంనాడు స్పష్టం చేసారు. వారు మాట్లాడుతూ పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, అన్నిజిల్లాలకు చెందిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులల్లో ప్రయాణం చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా మహిళలు ఈ అవకాశంను వినియేగించుకోవాలని వారు కోరారు.

# వాల్మీకుల ఎస్టీ సాధనకై.. కర్నూలు జిల్లాలో కీలక సమావేశం

– గ్రామీణ స్థాయి నుండి ఉద్యమానికి సిద్ధం కావాలి – ప్రాణాలైనా అర్పిస్తాం ఎస్టీ హోదా సాధిస్తాం.. – వాల్మీకి నాయకుల తీర్మానం

**ఆదోని, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



ఆదోని పట్టణంలోని జేబీ గార్డెన్‌లో ఆదివారం వాల్మీకుల ఎస్టీ సాధన ధ్యేయంగా జిల్లా నలుమూలల నుంచి వాల్మీకి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక ప్రముఖులు ఘనంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బోజ్జమ్మ, మాజీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె ఆది కృష్ణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ హక్కు సాధనకై ఏ స్థాయిలోనైనా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. "మీ అందరి మద్దతు ఉంటే రాబోయే రోజుల్లో తీవ్రస్థాయిలో పోరాడి వాల్మీకులకు ఎస్టీ హోదా తీసుకొస్తా. గతంలో 2019 ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలులో జరిగిన బహిరంగ సభలో వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చుతానని హామీ ఇచ్చారు. కానీ అది అమలుకాకపోవడం బాధాకరం" అని పేర్కొన్నారు. మీ అందరి సహకారంతో ఎస్టీ హోదా సాధించడానికి నేను సిద్ధమన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ, "గత టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో తీర్మానం చేసి వాల్మీకులను ఎస్టీలలో చేర్చాలని కేంద్రానికి పంపింది. కానీ 2019లో టిడిపి ఓటమిపాలవడంతో ఆ ప్రయత్నం ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం నాలుగు జిల్లాల్లో వాల్మీకులను మాత్రమే ఎస్టీల్లో చేర్చుతామని తప్పుడు నివేదికను పంపడం వల్ల సమస్య ముందుకు సాగడం లేదు" అని విమర్శించారు. గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ, " రాష్ట్రంలోని ఏ వాల్మీకులకు అన్యాయం జరిగితే అందరం కలిసికట్టుగా పోరాడాలి. న్యాయం జరిగే వరకు వెనకడుగు వేయకూడదు. రిజర్వేషన్ సాధన ద్వారానే వాల్మీకి బోయలకు విద్య, ఉపాధి, రాజకీయ, ఆర్థిక రంగాల్లో గౌరవనీయ స్థానం లభిస్తుంది" అని హితవు పలికారు. కప్పట్రాళ్ల బోజ్జమ్మ మాట్లాడుతూ.., "మన బోయలకు మంచి జరగాలంటే రిజర్వేషన్ తప్ప మరే దారి లేదు. గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులు, రైతులు, మహిళలు అందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలి. సమాజం మొత్తం ఒకటై పోరాడితేనే ప్రభుత్వం దిగివచ్చి ఎస్టీ హోదా ఇస్తుంది" అని అన్నారు. నాయకులు ఏకమై మాట్లాడుతూ, "దాదాపు 79 సంవత్సరాలు స్వాతంత్రం వచ్చి కూడా వాల్మీకులకు ఎస్టీ హోదా ఇవ్వలేదు. మన పెద్దలు చేసిన ఉద్యమాన్ని కొనసాగిస్తూ ఇప్పుడు మనం బలమైన కంఠంతో పోరాటం కొనసాగించాలి. గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతి కుటుంబం ఉద్యమంలో భాగస్వామ్యం కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంత్రాలయం రామకృష్ణారెడ్డి, కౌతాళం సురేష్ నాయుడు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, ఆదోని ఎంపీపీ పంపాపతి, మాజీ జెడ్పిటిసి రాంభీం నాయుడు, గోనిగండ్ల ప్రభాకర్ నాయుడు, ఎమ్మిగనూరు మాజీ ఎంపీపీ శంకరయ్య, ఈఎంబి లక్ష్మన్న, బి.ఎల్. నారాయణ, యాపిలయ్య, నందవరం లింగమూర్తి నారాయణ, క్రిష్ణగిరి వీరభద్రుడు, వెల్దుర్తి గోపి, గూడూరు ఎల్. వెంకటేశ్వర్లు, శేషు, బెలగల్ మద్దిలేటి లక్ష్మన్న, కోడుమూరు గోపాల్ నాయుడు, హనుమంతు బలరాం, చిప్పగిరి సీనియర్ నాయకులు తిమ్మయ్య, ఆల్ ఆర్వి అర్థగిరి, సీనప్ప, వడగుంద తిప్పయ్య, పంపపతి దుర్గయ్య, ఎర్రి స్వామి, ఆలూరు రాముడు, శ్రీరాములు, రమేష్ కుమార్, లోకేష్, ఆస్పరి రాజు, అలిగేరి నాయుడు, రిటైర్డ్ ఆఫీసర్ ఆంజనేయులు, దేవనకొండ కప్పట్రాళ్ల మల్లికార్జున, మంత్రాలయం మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, పెద్దకడబూరు నర్సప్ప, వెంకటేశులు, కోసి హీరో హోండా వీరేష్, పల్లిపాడు రామిరెడ్డి, ముత్తిరెడ్డి, కౌతాళం కాత్రికి చంద్ర బసవరాజు, మారెన్న, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్టు మీటర్లను రద్దుచేయాలి..!

– 26న ర్యాలీ, ధర్నా

**ఆళ్లగడ్డ, ఆగస్టు 17, ప్రభాతవార్త ః**



రాష్ట్ర ప్రభుత్వం స్మార్టు మీటర్లు బిగించడం వల్ల ప్రజలపై పెనుభారం పడుతుందని స్మార్టుమీటర్ల రద్దు కొరకు ఈనెల 26న ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టనున్నామని ఈ ధర్నాను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక జేఏసి కార్యాలయంలో స్మార్టుమీటర్లకు వ్యతిరేక రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్టు మీటర్లు బిగించడం వల్ల రాష్ట్రంలోని ప్రజలందరిపైన మోయలేని భారాలు పడుతున్నాయని ఇప్పటికే పెరిగిన కరెంటు చార్జీలు, ట్రూ అఫ్ చార్జీలు సర్‌చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపారన్నారు. వినియోగదారుల ఫోరం ద్వారా కోర్టులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోతుందని అందువల్ల వినియోగదారులందరు ఐక్యంగా రాజకీయాలకతీతంగా స్మార్టుమీటర్లకు వ్యతిరేకంగా పోరాడాలని వారు తెలిపారు. ఈనెల 26న మంగళవారం ఉదయం ఆర్టీసీ బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం విద్యుత్ ఏడీ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం ద్వారా తమ నిరసనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పట్టణంలోని విద్యుత్ వినియోగదారులు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులందరు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మీర్జాపురంలో కార్డెన్‌సెర్చ్

**కొలిమిగుండ్ల, ఆగష్టు 17, ప్రభాతవార్త ః**



కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో ఆదివారం సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి తెల్లవారుజామున కార్డన్‌సెర్చ్ నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటిని తనిఖీ చేసి గ్రామంలో కవా నిర్వహించి పురవీధుల వెంట పోలీసులు తిరిగిన అనంతరం గ్రామ ప్రజలతో సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో దొంగతనాలు, బెల్టుషాపులు, నాటుసారా నిర్వహించే వారికి కలిగే నష్టాల గురించి వివరించారు. గ్రామంలో ఏవరైనా ఇలాంటి నేరాలకు పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా గ్రామ ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు. ఎస్ఐ గోపాల్, ఏఎస్ఐలు నాయక్, బాబాఫకృద్దిన్, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ కార్యకర్త మృతి బాధాకరం

– టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య

– నివాళులు అర్పించిన టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య

**కౌతాళంరూరల్, ఆగష్టు17, ప్రభాతవార్త;**



మండలంలోని రౌడూరు గ్రామంలో టీడీపీ సీనియర్ కార్యకర్త బోయ వీరేష్ ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య గ్రామానికి చేరుకుని, బోయ వీరేష్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని ఓదార్చారు. టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య మాట్లాడుతూ బోయ వీరేష్ మృతి బాధాకరమన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేశాడన్నారు. బోయ వీరేష్ మృతి బాధాకరమని వాపోయారు. బాధితా కుటంఉబానికి మట్టి ఖర్చులకై ఆర్థిక సాయం అందించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ సీనియర్ నాయకులు సాద్రి బసవరాజు, కురువ వీరేష్, ముక్కన్న, గ్రామ నాయకులు ఎల్లయ్య, శివ, వీరభద్ర, అనిల్, రమేష్, బాషా, వీరేష్, తాయన్న, నాగరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఆర్టీసీ ఆస్తులను కాపాడుకునేందుకు ఉద్యమించాలి

– ఆర్టీసీ స్థలాన్ని లులూ గ్రూప్‌కు కేటాయిస్తే ఆందోళనలు చేపడుతాం

– ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్

**నంద్యాల టెక్కె, 17 ఆగస్టు, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఆర్టీసీ ఆస్తులను కాపాడుకు నేందుకు అన్ని సంఘాలు ఉద్యమించాలని అలాగే విజయవాడలో ఆర్టీసీ స్థలాన్ని లులూ గ్రూప్‌కు కేటాయిస్తే ఆందోళనలు చేపడుతామని నంద్యాల ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ( ఈయూ) జిల్లా కార్యదర్శి ఆర్ఎస్.రావు హెచ్చరించారు. నంద్యాల నిశాంతిభవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్ఎస్.రావు మాట్లాడుతూ విజయవాడలో ఆర్టీసీకి చెందిన వందల కోట్లు విలువ చేసే 4.15ఎకరాల స్థలంను లులూ షాపింగ్ మాల్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం విడుదల 137జీఓను తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. దశాబ్దాలుగా ప్రజలకు రవాణా సౌకర్యాలు అందిస్తూ అందుబాటులో ఉన్న 200బస్సులను, 1100మంది ఉద్యోగులను ప్రజలకు దూరం చేసేలా బడా వ్యాపారవేత్తల కోసం తీసుకొచ్చిన జీవోను రద్దు చేసేంతవరకు ఆందోళనలు చేపడుతామన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జోనక్ సహాయ కార్యదర్శి వి.దేవసహాయం మాట్లాడుతూ విజయవాడలోని ఆర్టీసీ స్థలాన్ని 1959లో అప్పటి ప్రభుత్వం రూ.4లక్షల నిర్దేశించగా ఆర్టీసీ యాజమాన్యం కొనుగోలు చేసిందని నేడు కోట్ల విలువ చేసే ఆస్థలాలను ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసే జీఓను వెనుక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర శివారులో ఇలాంటి షాపింగ్‌లను ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని నిరంతం రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వ పెద్దలు 29ఎకరాల ఆర్టీసీ ట్రైనింగ్ కళాశాల స్థలాన్ని హెచ్ఈఎల్‌కు కట్టబెట్టారని అందుకు బదులుగా ఇస్తామన్న స్థలం ఇప్పటివరకు ఒక్క గజం కూడా కేటాయించలేదన్నారు. ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తే అన్ని సంఘాలు జేఏసీగా పోరాటం చేసి అడ్డుకుంటామన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని అందుకోసం వారికి ఆర్టీసీ డిపోలను అప్పజెప్పడాన్ని ఎంప్లాయిస్ యూనియన్‌గా వ్యతిరేకిస్తున్నామని ఇలాంటి చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఆర్టీసీని కాపాడుకునేందుకు రాష్ట్రం నాయకత్వం నుండి ఏపోరాటాలకు పిలుపునిచ్చినా ఉద్యమించడానికి సిద్దంగా ఉంటామని ఆయన తెలిపారు. ఈసమావేశంలో జిల్లా కోశాధికారి డీఎన్ఎస్.రాయుడు, ప్రచార కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, డిపో అధ్యక్షులు కొండారెడ్డి, సహాయ కార్యదర్శి జీఎల్.రెడ్డి, సభ్యులు కాశీం, సుధాకర్‌లు పాల్గొన్నారు.

# ఎస్‌సి ఎస్‌టి కేసు నమోదు

**రుద్రవరం, ఆగస్టు 17, ప్రభాతవార్త**



మండలంలోని కొండమాయపల్లె గ్రామానికి చెందిన దళితులపై దాడిచేసి కులంపేరుతో దూషించినందుకు ఎస్‌సిఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేసినట్లు రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ కొండమాయపల్లె గ్రామానికి చెందిన దళిత చిన్న ఓబులేసు తండ్రి నడిపి పాములేటితన పొలంలో ఈనెల 12న తల్లి లక్ష్మమ్మతో కలిసి పనిచేస్తుండగా పొలం ప్రక్కనే ఉన్న సాలే కులానికి చెందన వాసగిరిచిన్న జంబులయ్య, వాసగిరిజయకుమార్, సాలేరవికుమార్, గడ్డంమద్దులేటి, గడ్డంమణికంఠ, మరికొందరు వ్యక్తులు పనిచేసుకుంటూ ఫిర్యాది, అతని అమ్మపై దాడి చేసి కులంపేరుతో దూషించి మారణాయుధాలతో దాడిచేశారన్నారు. ఈ దాడిలో ఫిర్యాది ఎడమకన్ను చెవి క్రింద గాయాలైనాయన్నారు. ఫిర్యాదు మేరకు ఎస్‌సిఎస్‌టి వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన సొసైటి చైర్మన్

**ఆత్మకూరు, ఆగష్టు17, ప్రభాతవార్త :**



శ్రీశైలం నియోజకవర్గంలో ఇటివలే కాలంలో పార్టీ ఆదేశాలతో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో ఆత్మకూరు వ్యవసాయ పరపతి సంఘంలో నూతనంగా నామినేటేడ్ కమిటి చైర్మన్‌గా ఎంపికైన ఆత్మకూరు షాబుద్దిన్ కమిటి సభ్యులు రమేష్, ప్రవీన్‌లు ఆదివారం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు శాలువలతో ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పార్టీ జెండా మోసినందుకు నాకు నామినేటేడ్ పదవులో అవకాశం కల్పించిన ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి రుణపడి ఉంటానని తెలియజేశారు. అన్నదాతల కోసం ప్రభుత్వం అమలు చేసే సబ్సీడి రుణాలు, ఎరువులతో పాటు అని విదాలుగా ఆత్మకూరు వ్యవసాయ పరపతి సంఘాని అభివృద్ధి చేసే దిశగా ముందుటామని వివరించారు. వీరి వెంటా టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# అనారోగ్యంతో యువకుడు జ్యోతిరత్నం మృతి

**పాములపాడు రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్తః**



పాములపాడు మండలం భానుముక్కల గ్రామానికి చెందిన సిఎస్ఐ పాస్టర్ గడ్డం యోహన్ చిన్న కుమారుడు గడ్డం జ్యోతిరత్నం (25) జ్వరం, జాండిల్స్‌తో బాధపడుతూ శనివారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య భానుముక్కల గ్రామానికి చేరుకొని జ్యోతిరత్నం మృతదేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పాములపాడు మండల టిడిపి క్లస్టర్ ఇంచార్జీ బండ్లమూరి వెంకటేశ్వర్‌రావు కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు ఉన్నం రాముచౌదరి, రాగే రాముడు, సి రామకృష్ణలు ఎమ్మెల్యేతో పాటు ఉన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

**గోనెగండ్ల, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



కూటమీ ప్రభత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా సమితి మాజీ సభ్యులు మద్దిలేటి నాయుడు,తాలుకా రైతు సంఘం అధ్యక్షుడు మాలిక్‌బాషా, సీపీఐ సహాయ కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు.ఆదివారం వారు సీపీఐ రాష్ట్ర మహాసభలకు సంబందించిన వాల్ పోస్టల్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పెండింగ్‌లో ఉన్న సాగు నీటి కాలువలను ప్రాజెక్టులను వెంటనే ప్రభుత్వం పూర్తి చేయాలని కోరారు. ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ భృతి మహిళలకు ప్రతి నెల రూ.1500 ఇవ్వాలన్నారు.ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్నప్పటికి పేదలకు మూడు సెంట్ల స్థలం ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టలేదని వారు గుర్తు చేశారు. ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలు, నరగంలో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శివరామంజిని, బొబ్బిలి, బేతాళ బాషా, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రతిరోజు ఉదయం, సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు

**కర్నూలు విద్య, ఆగష్టు 17, ప్రభాతవార్త ః**



త్రైత సిద్ధాంత ప్రభోదసేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక రేమదూరు కల్లూరు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ప్రతిమను శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కల్లూరు మండలం రేమదూరులో పాతపంచాయితీ వద్ద కొలువుతీరిన శ్రీకృష్ణస్వామికి ప్రతిరోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా పూజలు, భగవద్గీత శ్లోకాలు, పారాయణం చేసి రెండవ రోజు ఆదివారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు పల్లకీ పాత పంచాయితీ అఫీసు నుండి కొత్త పంచాయితీ అఫీసు వరకు వెళ్లడం, తిరిగి అదేరూట్‌లో పాతపంచాయితీ అఫీసులో కృష్ణ వరకు కొలువు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పురవీధుల్లో అంగరంగా వైభవంగా జరిగింది. నేటి ఊరేగింపుతో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రభోదసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక రేమదూరు అల్లూరు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఓబులేసు, పురుశోత్తమ్‌రెడ్డి, శేషయ్య, గంగన్న, సుధాకర్, ఓబులేసు, చైతన్య, శివ నాగ సుంకన్న, నరసింహా, మద్దిలేటి, లత, లక్ష్మీ, సునీత, పద్మావతీ, అనితలు పాల్గొన్నారు.

# పత్తి కాయలు రాలకుండా.. నివారణ చర్యలు తీసుకోవాలి

**గోనెగండ్ల, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి పొలంలో పత్తి చెట్లకు ఉన్న పత్తి కాయలు రాలిపోతున్నాయని అందుకుగాను నివారణ చర్యలు చేపట్టాలని ఏడీఏ మహమ్మద్ ఖద్రీ కోరారు.ఆయన రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు.ముందుగా వీటి నివారణకు పోటాషియం నైట్రేట్ 5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.తరువాత ప్లోనోఫాక్స్ 1 మిల్లీ లీటర్‌ను 5 లీటర్లు నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు.కాయలు కుళ్ల నివారణకు కాపర్ అక్సిక్లోరైడ్ 3గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు.

# దేవరగట్టులో టెంకాయ వేలం పాటలు

**హోళగుంద, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయ ఆవరణంలో ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో నెరనికి నెరనికి తాండ కొత్తపేట గ్రామ ప్రజల ఆధ్వర్యంలో టెంకాయ వేలంపాట నిర్వహించడంమైనదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న దసరా ఉత్సవాలను భాగంగా టెంకాయ వేలం పాటలు నిర్వహించామన్నారు. టెంకాయ వేలం పాటలు ముగ్గురు పాల్గొనగా గాదిగౌడ్ 30 రోజులుగాను 4 లక్ష రూపాయలు టెంకాయ వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్, పకీరప్ప, మల్లి, రాము నాయక్, రాజశేఖర్ గౌడ్, మల్లికార్జున్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# అవార్డు అందుకున్న హెడ్‌కానిస్టేబుల్‌ని సన్మానించిన ఎస్సై

**నందికొట్కూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కె.నూర్‌అహ్మద్ చేవలకు గుర్తింపుగా 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఆదివారం స్తానిక స్టేషన్‌లో అవార్డు పొందిన హెడ్‌కానిస్టేబుల్‌ను ఎస్సై తిరుపాల్ శాలువకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎఎస్సై మేరీజయంతి, సిబ్బంది పోలీసులు పాల్గొని అభినంధనలు తెలిపారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**ఆస్పరి, ఆగష్టు 17, ప్రభాతవార్త :**

ఈ నెల 23 నుండి 25 వరకు ఓంగోలులో జరిగే సిపిఐ 28వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి విరుపాక్షి, జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య పిలుపు నిచ్చారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించడం జరుగుతుందన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి, పారిశ్రామిక అభివృద్ధి, విద్యార్థి,యువజన శ్రామిక, మహిళ దళిత మైనార్టీ సమస్యలపై ఉద్యోగ ఉపాధ్యాయ పరిష్కారం కోసం భవిషత్తు కార్యాచరణ రూపొంధిచడం జరగుతుందని వారు తెలిపారు. అనంతరం మహాసభల పోష్టర్లను విడుదల చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు అంజినయ్య, ఉరుకుందప్ప, వీరేష్, హానుమంతు, రంగప్ప, గోవిందు, నల్లప్ప పాల్గొన్నారు.

# అందరితో సామాన్యుడిలా కలిసి పోతున్న ఎమ్మేల్యేగిత్తా

**నందికొట్కూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త :**



ఓ చిన్న పదవి వస్తేనే నేనే రాజు నేనే మంత్రి అనే దర్పం ప్రదర్శించే ఈ రోజుల్లో అది నాకు వర్తించదు. నేను ఎమ్మెల్యే అయిన నేను ఇలాగే ప్రజలలో కలిసి ఉంటాను అన్న రీతిలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య ఆచరణలో చూపుతున్నాడు. ఏదైన కార్యక్రమం ఉందంటే సమయపాలన పాటిస్తున్నారు. ఆదివారం పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలో పాల్గొన్నారు. ముగిసిన వెంటనే సమీపంలో ఉన్న చిన్న హోటల్‌లోకి ఎలాంటి హంగామా లేకుండా సామాన్యుడిలా వెళ్ళి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అల్పాహారం తీసుకొని బిల్లు చెల్లించి వెళ్ళి పోయారు. పట్టణంలో అనేక సమయాలలో ఎమ్మెల్యే ఇలా అల్పాహారానికి హోటల్‌కు రావడం చూసి ప్రజలు నాయకుడంటే ఇలా ఉండాలి కదా అంటూ చర్చించుకోవడం కనిపించింధి.

# మంగంపల్లి వద్ద లారీ బోల్తా.. డ్రైవర్‌కు తీవ్రరక్తగాయాలు

**వెల్దుర్తి, ఆగస్టు17, ప్రభాతవార్త :**



వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌హెచ్44 జాతీయ రహదారిపై కర్నూలు నుంచి డోన్‌వైపుకు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో డ్రైవర్ ఆంజనేయులు తలకు కాళ్లు,చేతులకు తీవ్ర రక్తగాయాలై అపస్మారకస్థితిలోకి చేరుకున్నాడు.ప్రమాద విషయం తెలుసుకున్న వెల్దుర్తి 108 అంబులెన్స్ పైలెట్ ఉస్మాన్‌బాష హుటాహుటీన అక్కడకు చేరుకొని ఆంజనేయులును కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు.క్షతగాత్రుడు తెలంగాణ రాష్ట్రం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన వాడుగా గుర్తించారు.ఇతను తన లారీలో దాణను లోడ్ చేసుకొని డోన్ వైపుకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం శనివారం అర్ధరాత్రి జరిగినట్లు తెలిసింది.ఈ ప్రమాదంపై వెల్దుర్తి పోలీసులు ఆదివారం విచారణ చేపట్టారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**నందవరం, ఆగష్టు 17, ప్రభాతవార్తః**



పొలాలు కౌలుకు చేసుకొని సరైన ధరలు లేక వేల రూపాయలు అప్పులు చేసుకొని, కుటుంబాన్ని పోషించలేక హాలహర్వి బోయ రాజు (27) అనే యువకుడు ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి భార్య బోయ మహాదేవి పోలీస్‌స్టేషన్‌లో తెలిపిన వివరాల మేరకు గత మూడు సంవత్సరాల నుండి మూడు ఎకరాల పొలంలో మిరప పంటలు వేస్తు గత రెండు సంవత్సరాల నుండి మిరపకు సరైన ధరలు లేక పెట్టుబడులకు సరిపోని వేతనం దీంతో కౌలుకు, పెట్టుబడి ఖర్చు సుమారు రూ.6 లక్షలు అప్పు అయిందన్నారు. ఈ అప్పు విషయంపై అనేక సార్లు నాతో గొడవకు దిగివెళ్లిపోయేవాడు. రెండు నెలల క్రితం నేను డెలివరీ అపరేషన్ చేయించుకున్నా. శనివారం సాయంత్రం మా అమ్మ నాన్న ఇంట్లో ఉంటున్న నా దగ్గరకు వచ్చి మన ఇంటికి వెళ్లిపోదాం రా అన్నాడు. అందుకు తిరస్కరించాను. నాభర్త ఆదివారం ఉదయం 8.30 గంటలకు ఏవరు లేని సమయంలో రేకులషెడ్డుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని ఆమె తెలిపారు. వీరికి ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య ఇచ్చిన సమాచారం మేరకు స్టేషన్ ఇంచార్జీ కొదండరామిరెడ్డి కేసు నమోదుచేసి విచారణ చేపడతామని తెలిపారు.

# ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం

**మహానంది, ఆగష్టు 17, ప్రభాతవార్తః**

మహానంది మండలం గాజులపల్లె రైల్వేస్టేషన్ సమీపంలో ట్రాక్‌పై గుర్తుతెలియని మృతదేహం గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం ఉదయం ట్రైన్‌లో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని ప్రయాణికుడు ప్రమాదవశాత్తు కిందపడడంతో మృతిచెందినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎడతేరపి లేకుండా వర్షాలు.. ఉప్పొంగిన వాగులు

**: నేడు రేపు బారీ వర్షాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు**

**: బిక్కుమంటున్న కుందూ పరివిహాక గ్రామాలు**

**: ఎప్పటికప్పుడు సమాచారము ఇవ్వాలన్న రెవెన్యుశాఖ**



**కోవెలకుంట్ల, అగస్టు 17,ప్రభాతవార్త**

బంగాళా ఖాతములో ఏర్పడిన అల్పపీడము వాయు గుండముగా మారడముతో రాత్రి పగల్లు అనే తేదాలేకుండా ఎడతేరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి తోడు నేడు రేపు బారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేయడముతో కుందూ వెంట ఉన్న లోతట్టు ప్రాంతాలు ప్రజలు బిక్కు బిక్కుంటు జీవిస్తున్నారు. కోస్తా, ఇతర ప్రాంతాల్లో బారీ అతిబారీ వర్షాలు కురుస్తుండముతో శ్రీశైలంప్రాజెక్టుకు వరద నీరు పోట్టేతున్నది. నంద్యాల జిల్లాలో నేడు రేపు బారీ వర్షాలు కురుస్తాయరని జిల్లా సర్వోన్నతాదికి ప్రకటన జారీ చేయడము జరిగింది.దీనితో కుందూ నదీ పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూడా హెచ్చరికలు జారీ చేశారు..ముఖ్యంగా జిల్లా కేంద్రమైన నంద్యాలోని హరిజన పేట,అలాగే నంద్యాల మండలంలోని తోడుర్చేరు, బండిఅత్మకూరు, కోవెలకుంట్ల మండంలోని యం.గోవిందిన్నె, దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు, ఉయ్యావాడ మండంలోని మాయలూరు, నర్సిపల్లె, సుద్దమల్ల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాని కలెక్టరు సూచించారు. అసరమైతే కుందూ నది అనుకుని గ్రామల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యు శాఖ అదేశాలు జారీ చేసిందికుందూ నదీ ఉధృతంగా ప్రవహిస్తుండముతో రెవెన్యు శాఖ అగ్రామాల ప్రజలను అలర్టు చేసింది.ముఖ్యంగా ఈవాయుగుండం వల్ల ఈదురు గాలులు, మోస్తారు నుండి బారీ వర్షాలు కురుసే అవకాశము ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు అయా మండల రెవెన్యు కార్యాలయలకు సమాచారము అందింది.ఈ మేరకు వర్షాలు పడితే సహాయక చర్యల నిమిత్తంకలెక్టరేట్‌లో కమాండన కంట్రోల్ రూమ: ఏర్పాటు చేస్తు అక్కడి ఫోన్ నెంబరు 0814293903కూడా ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూం 24=7ప్రకారము పని చేస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. ముందస్తు జాగ్రత్తచర్యలు తీసుకోవాలని అదికారులనుచ అదేశించారు. రైతులు వారి దాన్యం పశుసంపదను సురక్షితంగా కాపాడుకునే చర్యలు చేపట్టాలి, ప్రజలందరు అత్యసరమైతే తప్ప బయటకు రావద్దు ఇళ్లలోనే సురక్షితంగా ఉండాల నిసూచించారు. ప్రమాదకరముగా నీరు ప్రహించే కల్వర్ల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలని సూచించింది. ముఖ్యంగ వైద్య సేవలకు అంతరాయము కులుగకుండా అన్ని ప్రభుత్వ అసుపత్రుల్లో అసరమైన మందులను సిద్దంగా ఉంచుకోవాలని వైద్యాదికారులను కూడా వాతావరణ శాఖ అదేశించింది.

# ఒంగోలు లో రాష్ట్ర మహాసభలకు.. అధిక సంఖ్యలో తరలిరండి

**: కె శ్రీనివాసులు, ఎస్ మునెప్ప**

**కర్నూలు ఆగస్టు 17 , ప్రభాతవార్త ప్రతినిధి :**

ఆగస్టు 23 నుండి 25 వరకు ఒంగోలు పట్టణంలో జరిగే సిపిఐ 28 రాష్ట్ర మహాసభలకి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో యువకులు నిరుద్యోగులు తరలి రావాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప లు పిలుపునిచ్చారు ఆదివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర ఆఫీస్, బేవర్స్ సమావేశం ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీనివాసులు మునెప్ప లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు యువతకు నిరుద్యోగులకి రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ప్రతినెలా 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని , వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాలంటీర్లను కొనసాగించలేమని మాట మార్చి చెప్పడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టడానికి ఒంగోలులో జరుగుతున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి ఉపయోగపడుతుందని కావున ఈ మహాసభల కి కర్నూలు జిల్లా నుండి అధిక సంఖ్యలో యువతీ, యువకులు నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి వెంకటేష్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బిసన్న నగర ఆఫీస్ బేరర్స్ చంటి రాజశేఖర్ రవి శ్రీకాంత్ కళాకర్, వీరయ్య, సురేంద్ర యాదవ్ రాజ్ కుమార్, రసూల్ తదితరులు పాల్గొన్నారు




# శ్రీఉమామహేశ్వరస్వామి వారిని దర్శించుకున్న జాయింట్ కలెక్టర్

**బనగానపల్లె, ఆగస్టు 17, ప్రభాతవార్తః**



మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వ రస్వామి వారి దర్శనార్థనం కర్నూలు జాయింట్ కలెక్టర్ బి నవ్య ఆదివారం యాగంటి దేవస్థానం చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆమెకు యాగంటి దేవస్థాన కార్య నిర్వాహణ అధికారి పాండు రంగారెడ్డి ఆలయ సిబ్బంది అక్కడకు చేరుకోగానే ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు స్వామివారి ప్రత్యేక పూజలు జరిపించి, స్వామివారి జ్ఞాపికను అందజేసి తీర్థప్రసాదాలు శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో యాగంటిపల్లె ఉపసర ్పంచ్ మౌలీశ్వర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవుడు, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల నూతన సచివాలయంలో విధి నిర్వహణ లేదు

**- ఎమ్మెల్యే ప్రారంభించినా నిరుపయోగంగా దర్శనమిస్తున్న సచివాలయం**

**- పాత సచివాలయంలోనే విధులు.. ప్రజాధనం దుర్వినియోగం...**

**- పీఆర్ అధికారుల నిర్లక్ష్యమేనా...?**




**పాములపాడు రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్తః**

ప్రభుత్వాలు ప్రజలకు సౌకర్యవంతంగా సులభతరంగా సేవలు అందించాలని గ్రామాల్లో సచివాలయాలు నిర్మాణాలు చేపట్టాయి. కానీ కొన్ని గ్రామాల్లో సచివాలయాల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయాయి. కొన్ని గ్రామాలో సచివాలయాలు పూర్తి అయినప్పటికి ప్రారంభమానికి నోచుకోక నిరుపయోగంగా మారాయి. బనకచర్ల గ్రామంలో ఈసంవత ్సరం ఫిబ్రవరి 19న నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య చేతుల మీదుగా నూతన సచివాలయం ప్రారంభించినప్పటికి సచివాలయంలో ఎలాంటి సేవలకు నోచుకోక అందక నిరుపయోగంగా మారింది. భానుముక్కల గ్రామంలో సచివాలయ నిర్మాణం పూర్తి అయినప ్పటికి ప్రారంభానికి నోచుకోలేదు. ఇరుకగదుల్లో సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులున్నాయి. అదేవిధంగా బనకచర్ల గ్రామంలో రైతు భరోసా కేంద్రం నిర్మాణం పూర్తి అయినప్పటికి ప్రారంభానికి నోచుకోలేదు. మండలంలోని మిట్ట కందాల, పాములపాడు, జూటూరు, చెలిమిల్ల, ఇస్కాల, గ్రామాల్లో సచివాలయాల నిర్మాణం వివిధ దశల్లో నిలిచిపోయాయి. పంచాయితీరాజ్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమా.. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అని ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. బనకచర్ల గ్రామంలో ఎమ్మెల్యే సచివాలయం ప్రారంబించి సచివాలయానికి సీసీ రోడ్డుకు భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రారంభించిన నూతన సచివాలయంలో విధులు నిర్వహించకపోవడం ఆ గ్రామ ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన సచివాలయంలో అధికారులు విధులు నిర్వహించి ప్రజలకు సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మిగనూరు మండల.. బీజేపీ ఇంచార్జీగా దయాసాగర్..!

**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



బీజేపీ అధిష్టానం పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా పలు నియోజకవర్గాల్లోని మండలాలకు కొత్త ఇంచార్జీలను నివేదిక ద్వారా ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ జి, జిల్లా అధ్యక్షులు రామ కృష్ణలు ఇంచార్జీల పేర్లను ప్రకటించారు. ప్రధానంగా బీజేపీ తెలుగు రాష్ట్రాల్లో అధికారమే లక్ష్యంగా పనిచేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఆ పార్టీ అగ్రనాయకత్వం పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే.. జిల్లాలో సమర్థులను ఇంచార్జీలుగా నియమించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు టౌన్, ఎమ్మిగనూరు మండలానికి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి 21 వ వార్డు కౌన్సిలర్ విజిఏ దయాసాగర్ ను నియమించడం జరిగింది. నాకు ఇచ్చినటువంటి బాధ్యతను నీతిగా నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు మేలు చేసే విధంగా బీజేపీ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందించే విధంగా నడుచుకుంటానని వారికి తెలియజేస్తూ మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**నంద్యాల టెక్కె, 17 ఆగస్టు, ప్రభాతవార్త:**



నంద్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. 18వ తేది సోమవారం ఉదయం 9.30గంటల నుండి నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో అర్జీదారుల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందజేయాలని, ఉదయం 9.30గంటలకు అధికారులందరూ తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

# అడవి పందుల విధ్వంసం.. రైతులకు తీవ్ర నష్టం

**కొత్తపల్లె, ఆగష్టు 17, ప్రభాతవార్తః**



నల్లమల అటవీప్రాంత పరిసర గ్రామాల్లో సాగుచేసిన మొక ్కజొన్న పంటలపై అడవి పందులు దాడిచేసి పంటను ధ్వంసం చేస్తున్నాయని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పంట చుట్టు చీరెలు కట్టడం, మైకులు ఏర్పాటు చేసేందుకు అదనంగా సాగుఖర్చు పెరుగుతుంది. ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లె మండలాల్లో అటవీప్రాంతానికి సమీపంలో 10 వేల ఎకరాలకుపైగా మొక్కజొన్న పంటను సాగుచేశారు. పంట కంకి అరంభదశలో ఉంది. దాంతో అడవిపందులు ఆకలితీర్చుకునేందుకు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. కొత్తపల్లి మండలంలోని గువ్వలకుంట్ల, శివపురం, సింగరాజుపల్లి, పెద్దగుమ్మాడాపురం, ముసలిమడుగు, ఎర్రమఠం, పాతమాడుగుల, కపిలేశ్వరం గ్రామాల్లో సాగుచేసిన పంటలపై అడవి పందుల దాడి అధికమయింది. అటవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెద్దగుమ్మాడాపురంలో 100 ఎకరాల్లో దాడిః గత వారంరోజుల వ్యవధిలోనే 100 ఎకరాలకు పైగా పంటలను పందులు ధ్వంసం చేశాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం అర్ధరాత్రి పందుల భారీగుంపు పంటలపై దాడిచేయడంతో పంట ధ్వంసం అయింది. దీంతో రైతులు అందోళన వ్యక్తం చేయడంతో అటవీశాఖ అధికారులు నామమాత్రంగా పంటలను పరిశీలించి వెళ్లిపోయారు. ఎటువంటి భరోసా ఇవ్వలేదని అటవీశాఖ అధికారులు పంటలకు రక్షణ కల్పించాలని లేదంటే అందోళన చేపడతామని రైతులు చెబుతున్నారు.

# సొసైటీ సేవలు అభినందనీయం..

**: రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్**

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 17 ప్రభాతవార్త :**

కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని ఈడెన్ గార్డెన్స్‌లో కిద్మత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ థ్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సపోర్టర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన గౌరవ అతిథిగా పాల్గొన్నారు. సొసైటీ తరుపున ముస్లిం మైనారిటీలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ రుణాలు చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రుణ గ్రహీతలు తమ వ్యాపారాభివృద్ధితో పాటు పిల్లల చదువు, నైపుణ్యాభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. సొసైటీ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా 69 వ ఏపీయుడబ్లుజే ఆవిర్భావ దినోత్సవం

**ఎమ్మిగనూరు రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త:**



ఎమ్మిగనూరు పట్టణం లో ఘనంగా ఏపీయుడబ్లుజే ఆవిర్భావ దినోత్సవం ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 69 వ ఆవిర్భావ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక సోమప్ప సర్కిల్ నందు ఏపీయుడబ్లుజె గౌరవ అధ్యక్షుడు వడ్డే బజారప్ప జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్లుజే తాలూకా అధ్యక్షులు శ్రీనివాస నాయుడు,పట్టణ అధ్యక్షుడు జిబి పరమేశ్వర మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు గత 68 ఏళ్ళుగా కృషి చేస్తున్నది కేవలం ఒక్క ఏపీయుడబ్లుజె మాత్రమే. దేశంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్( ఐజెయు) కు అనుబంధంగా రాష్ట్రంలో ఏపీయుడబ్లుజె ఉందన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పళ్ళు ,బ్రెడ్లు ,జ్యూస్ పంపిణీ చేశారు ఈ .కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉస్మాన్, గోవిందు రాజులు, ఏపీయుడబ్లు జే తాలూకా కార్యదర్శి చిన్నఆకుల నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే దేవేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జలవాడి బాషా, సహాయ కార్యదర్శి నూర్ అహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ రామకృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న , బాబురాజు తో పాటు నాయకులు మాగ్బుల్, ఆవుల శ్రీనివాసులు ,శివ, అశోక్, గొల్ల రవి కుమార్, తిరుమల వెంకటేష్,అనిల్,చిలకలడోన్ ఈరన్న వెంకటేష్, హరి, ఎల్లయ్య ఆచారి,బాలాజీ, ఎం రాజు,వీరయ్య,లక్ష్మన్న, ప్రసాద్, రవీంద్ర రెడ్డి, బనవాసి ఈరన్న, రహ్మాన్, సునీల్ కుమార్, రంగన్న, మహానంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

**– డీఈఓ శ్యామ్యూల్‌పాల్**

**ఆలూరు, ఆగస్టు17, ప్రభాతవార్త;**

ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కర్నూలు డీఈఓ శ్యామ్యూల్‌పాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆలూరులోని బీసీ బాలుర హాస్టల్‌ను తనిఖీ చేశారు. హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ఏ-4 పరీక్షలపై విద్యార్థులతో చర్చించారు. సంక్షేమ హాస్టళ్ల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు.



# నల్లమలలో ప్రకృతి అందాలు.. చూద్దాం రండి..!

**: పచ్చని అడవులో ఆహ్లాదకరమైన వాతవరణం**

**: అరుదైన జంతుజాలం పర్యటకులను పులకరించే జలపాతాలు**

**: ఎన్నో పుణ్యక్షేత్రాల మధ్యలో వింతలు, విశేషాలతో నిండిన నల్లమల అందాలు**


**: చుట్టు అడవులు, మధ్యలో ప్రకృతితో నిండిన పచ్చదనం**












**ఆత్మకూరు, ఆగష్టు17, ప్రభాతవార్త:**

చుట్టు పచ్చని అడవులు నల్లమలలో పర్యటకులను, భక్తులను కనువిందు చేసే ప్రకృతి అందాలు చూద్దాం రాండి అంటూ ప్రకృతితో నిండిన పచ్చదనం పిలుస్తుంది. అడవులో ఆహ్లాదకరమైన వాతవరణం చూస్తూ మైమరిపించే ప్రయాణంలో నల్లమల అందాలు, అరుదైన జంతు జాలం పక్షిజాతులు పర్యటకులను పులకరించే జలపాతాలు ఎన్నో పుణ్యక్షేత్రాలో మద్యలో వింతలు, విశేషాలతో నిండిన నల్లమల అందాలపై ప్రభాతవార్త పాఠకులకు ప్రత్యేక కథనం.. దేశంలోనే నల్లమల అంటేనే ఓ ప్రత్యేక పేరు గాంచింది. ఈ ప్రాంతంలో దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు ఎన్నో ఉన్నాయి. చుట్టు అడవి పచ్చని ప్రకృతి అందాలతో నిండిన నల్లమల మార్గంలో ప్రయాణికులకు, పర్యటకులకు వాహనదారులకు ఎన్నో వింతలు, విశేషాలు కనిపిస్తూ ముందుకు సాగుతున్నారు. వర్షాకాలంలో పచ్చని ఆకులతో అందాలను చూపించే ప్రకృతి చెట్లు, సంపదతో నిండిన అడవులో ఆ అడవులో నివశించే జంతుజాలం నల్లమల పెద్దపులులు, చిరుత పులులు, దుప్పులు, జింకలు, ఎలుగుబంట్లుతో పాటు అరుదైన పక్షిజాతికి చెందిన నెమలు, గుడ్ల గుబాలు ఎన్నో వింతలు, విశేషాలతో నిండిన నల్లమల అందాలలో రోడ్డుమీద వెళ్లే వాహనదారులకు నిత్యం ఇవి కనిపిస్తునే ఉంటాయి. సుదూరా ప్రాంతాల నుంచి వచ్చే భక్తాదులు, పర్యటకులు వీటిన్నంటికి చూసి మురిసిపోతుంటారు. సెలువులు వచ్చాయంటే పిల్లపాపాలతో ప్రకృతితో నిండిని నల్లమల అందాలు చూసేందుకు వాహనాలలో పెద్దఎత్తున్న తరలి వెళ్తున్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భ్రహ్మారాంభ, మల్లికార్జున ఆశీస్సులు, కృష్ణమ్మ పరువలతో పరుగులు తీస్తున్న కృష్ణనది జలాలతో పాటు బుద్దా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువు, బైర్లూటి ఏకోటూరిజం, వైఎస్సార్ స్మృతి వనం వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఓంకార పుణ్యక్షేత్రం, మహనంది, యాగంగి, ఆహోబిలంతో పాటు మరెన్నో ప్రకృతితో నిండిన నల్లమల అందాలు కనువిందు చేస్తున్నాయి. సప్తనదుల సంగమేశ్వరం, సరస్వతి దేవి ఆలయ పుణ్యక్షేత్రం కొలనుభారతిదేవి ఆలయాలలో ప్రకృతి నదుమ పచ్చని కొండలో దాగి ఉన్న నల్లమల అందాలను చూసేందుకు రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి నిత్యం తరలి వెళ్తూనే ఉంటారు. వర్షాకాలంలో నల్లమల అందాలలో అరుదైన జలపాతాలు చూసేందుకు అటవీశాఖ అధికారుల నిబందనలు అడ్డురావడంతో పర్యటకులు కాస్తా నిరుత్సహంకు గురవుతున్నారు. మైమరిపించే ప్రకృతి అందాలతో పాటు నల్లమలలో ఆహ్లాదకరమైన విశేషాలు, వింతలు చేసేందుకు నల్లమల అందాలను చూద్దాం రాండి... !

# ఎబియం పాలెంలో వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందికొట్కూరు,ఆగష్టు 17.ప్రభాతవార్త:**



పట్టణంలోని ఎబియం పాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన జి.ఎల్.ఎస్. ఆర్.ట్యాంక్‌ను నియెజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పాలెం లో నీటి సమస్య పరిష్కారం కావడం చాల సంతోషమని, ఇప్పటికే ఆల గ్రామాలలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ట్యాంక్‌లు నిర్మించామని, పట్టణంలో ఎబియం పాలెంలో కొంత కాలంగా ఉన్న నీటి సమస్య తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ చిన్నరాజు, 12వ వార్డు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి,2వ వార్డు కౌన్సిలర్ జాకీర్‌హుస్సేన్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబి, టిడిపి నాయకులు దేశెట్టి శ్రీనువాసులు, బొగ్గుల రమణమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సి.యం.రిలీఫ్‌ఫండ్ సద్వినియోగం చేసుకోవాలి :**

వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడేవారికి చికిత్సల నిమిత్తం సి.య.సహయ నిధి నుండి మంజూరయ్యే నిధులను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎబియం పాలెంలో దాసరి సరోజమ్మకు రూ.12 వేలు, కొల్లు నరసింహులు రూ. 43.914ల మంజూరు అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు.

# శ్రీశైలం డ్యాంకు తగ్గిన వరద ప్రవాహం

**రెండు రెడియల్ క్రస్ట్‌గేట్లు మూసివేత**

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు17,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ్రవాహం వేగం తగ్గుముఖం పట్టింది.ఈక్రమంలోనే జలశయం రెండు రెడియల్ క్రస్ట్‌గేట్లను ఇంజనీర్లు మూసి వేసి కేవలం మూడు రెడియల్ క్రస్ట్‌గేట్లతో దిగువ సాగర్‌కు నీటిని సాగనంపుతున్నారు.వచ్చిచేరుతున్న వరద నీటిని శ్రీశైలం డ్యాం ఇంజీన్లు ఎప్పటికప్పుడు అంచన వేసూ్త గేట్ల ంఖ్యాను పర్యవేక్షిస్తున్నారు.అధివారం సాయంత్రం సమయానికి మూడు రెడియల్ క్రస్ట్‌గేట్ల గుండా స్పిల్‌వే ద్వారా 79,269 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఒకోక్క గేటు 10 అడుగుల ఎత్తుమేరలో ఉంచి నీటి విడుదల కొనసాగిస్తున్నారు.కాగా శ్రీశైలం జలశయం నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 881.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 194.6605 టియంసిల నీరు నిల్వగా ఉంది.ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల స్పిల్‌వే గుండా 77,946 క్యూసెక్కుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి గుండా 38,818 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 49,632 క్యూసెకు ్యల నీరు,మొత్తం 1,78,101 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది. శ్రీశైలం డ్యాం గరిష్టస్థాయి నీటినిల్వలను సరిచూస్తున్నారు ఇంజనీర్లు.